క్లుప్తంగా

హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్‌ విందు



కొమరబండలో ఇఫ్తార్‌ విందును ప్రారంభిస్తున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ప్రమీల

కోదాడరూరల్‌ : హిందూ, ముస్లింల ఐక్యతకు ఇఫ్తార్‌ విందు ప్రతీక అని మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ సామినేని ప్రమీల అన్నారు. రంజాన్‌ మాసం సందర్భంగా కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల 10వ వార్డులో ముస్లింలకు మామిడి రామారావు దంపతులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఏటా ముస్లింలకు రామారావు ఇఫ్తార్‌ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌ మామిడి పద్మావతి, వంగవీటి రామారావు, జాన్‌ మహ్మద్‌, మునీర్‌, అబ్దుల్‌, నాగుల్‌, రఫీ, సీతయ్య, కిట్టు, లక్ష్మీనారాయణ, గోపి తదితరులు ఉన్నారు.

విగ్రహాల గ్రామోత్సవాన్ని జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : మండలంలోని తహసీల్దార్‌ కార్యాలయ సమీపంలో నూతన నిర్మించిన శ్రీకోదండరామాలయంలో సోమవారం ప్రతిష్ఠించనున్న విగ్రహాల గ్రామోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక శ్రీవాణి పాఠశాల నుంచి ఉదయం 7 గంటలకు ఊరేగింపు ప్రారంభం అవుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీజేపీ అభ్యర్థి సైదిరెడ్డిని కలిసిన నాయకులు

హుజూర్‌నగర్‌ : బీజేపీ నల్లగొండ పార్లమెంట్‌ ఎంపీ అభ్యర్థి శానంపుడి సైదిరెడ్డిని స్థానిక బీజేపీ నాయకులు ఆదివారం హుజూర్‌నగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.కోటిరెడ్డి, ఉమమహేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ, ఆర్‌.శ్రీను, వీరారెడ్డి, రామాంజనేయరెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన బచ్చలకూరి ముత్తయ్య (55), ఆత్కూరి లాలమ్మ (41) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతులు నిరుపేద కుటుంబాలకు చెందినవారు కావడంతో ఆదివారం అదే గ్రామానికి చెందిన జీఎస్‌సీ ఫౌండేషన్‌ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండు వెంకట్‌గౌడ్‌ మృతుల కుటుంబాలకు ఆరు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఇన్‌చార్జ్‌ నందిగామ రామారావు, కార్యదర్శి పోలంపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



మామిడి తోరణాలు కడుతున్న భక్తులు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో దేవాలయాల ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామి, గణపతి, కట్టమైసమ్మ, కోటమైసమ్మ, రాజనాలమ్మ, పోతరాజు ఆలయాల ప్రతిష్ఠ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయాల కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకలో భాగంగా గ్రామస్తులు స్వామివార్ల మాలలు ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్‌ స్తంభం



శిథిలావస్థలో ఉన్న విద్యుత్‌ స్తంభం

చిలుకూరు : చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో ప్రధాన రహదారిపై విద్యుత్‌ స్తంభం ప్రమాదకరంగా ఉంది. విద్యుత్‌ స్తంభం కింద భాగం సగానికి పైగా దెబ్బతిన్నది. దీంతో అది ఎప్పుడు కూలిపోతుందో అన్నట్లు ఉంది. అంతేకాకుండా స్తంభం రోడ్డు పక్కనే దారికి అడ్డుగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు నిత్యం ఆందోళన చెందుతున్నారు.ఈ విషయంపై సంబంధిత విద్యుత్‌ అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్‌ స్తంభాన్ని అక్కడి నుంచి తొలిగించి రోడ్డుకు దూరంగా మరో చోట ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

బిల్లులు రాక.. పనులు చేయక

- మాధవగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణం 80 శాతం పూర్తి
- బిల్లులు రాకపోవడంతో చివరిదశలో పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్‌
- శిథిలావస్థలో ఉన్న భవనంలోనే గ్రామ పంచాయతీ నిర్వహణ



మాధవగూడెంలో నిలిచిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు

చిలుకూరు : మండలంలోని మాధవగూడెం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు చివరి దశలో నిలిచిపోయాయి. దీంతో జీపీ ఏర్పాటు అయినప్పటి నుంచి గ్రామంలోని పాఠశాలలోని శిథిలావస్థలో ఉన్న భవనంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఉపాధి హామీ నిధుల నుంచి ఏడాది క్రితం భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజురయ్యాయి. ఆ నిధులతో పనులు ప్రారంభించారు. మొదట పనులు ముమ్మరంగా జరిగాయి. దాదాపుగా 80 శాతం పనులు పూర్తి అయ్యాయి. కానీ కాంట్రాక్టర్‌కు నేటివరకు ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో పనులు నిలిపివేశారు. పనులు నిలిపివేసి దాదాపుగా నాలుగు నెలలు కావస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు.

ఒక్కో భవనానికి రూ.20 లక్షలు..

కాగా, మండలంలోని దూదియాతండా, మాధవగూడెం, రామ్‌చంద్రానగర్‌, కొమ్ముబండతండాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయి. అయితే వీటిలో కొమ్ముబండా తండాకు మినహా మిగిలిన మూడు గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఒక్కొక్క భవనానికి రూ.20 లక్షలు మంజురయ్యాయి. వీటిలో దూదియాతండా, రామ్‌చంద్రానగర్‌ గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. కేవలం మాధగూడెం జీపీ నిర్మాణ పనులు మాత్రమే చివరి దశలో నిలిచిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే బిల్లులు మంజూరు చేసి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను



మాదవగూడెం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. నాలుగు నెలులు క్రితం పనులు నిలిచిపోవడంతో భవనం వృథాగా ఉన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాను. పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటాం.

– కల్లు కవిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాధవగూడెం

మిల్లుల కాలుష్యాన్ని నివారించాలి



జాన్‌పహాడ్‌ రోడ్డులో రాస్తారోకో చేస్తున్న రాఘవేంద్ర కాలనీవాసుల

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని జాన్‌పహాడ్‌ రోడ్డులో మిల్లుల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలని డిమాండ్‌ చేస్తూ రాఘవేంద్ర కాలనీవాసులు ఆదివారం నేరేడుచర్ల- జాన్‌పహాడ్‌ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్‌ మిల్లుల నుంచి వెలువడుతున్న దుమ్ముధూళి, పొగతో పాటు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, ధూళితో చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. తక్షణమే మిల్లు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆకారపు వెంకటేశ్వర్లు, చేవూరి యాలాద్రి, ప్రభాకర్‌రెడ్డి, రమణమ్మ, సరిత, నందిని, మమత, వాస పల్లయ్య, సయ్యద్‌ హుస్సేన్‌, కరుణాకర్‌ తదితరులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



నేరేడుచర్ల : దర్జీకి గొడుగు అందజేస్తున్న లయన్స్‌ క్లబ్‌ సభ్యులు



గరిడేపల్లి : గొడుగు అందజేస్తున్న చల్లా ప్రభాకర్‌రెడ్డి

నేరేడుచర్ల : పట్టణంలోని జాన్‌పహాడ్‌ రోడ్డులో చిరు వ్యాపారులకు నేరేడుచర్ల లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఆదివారం గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్‌ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు వెంట బట్టలు కుడుతూ జీవనం సాగిస్తున్న ఎస్‌కె మైబెల్లి, రాపోలు శంకర్‌లకు ఎండ నుంచి ఉపశమనం కోసం గొడుగులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ జోన్‌ చైర్మన్‌ యడవల్లి సత్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్‌ చైర్మన్‌ బట్టు మధు, జిలకర రామస్వామి, క్రాంతికుమార్‌, శ్రీనివాస్‌రావు, కనకయ్య, సురేష్‌ తదితరులు ఉన్నారు.

వెలిదండ గ్రామంలో..

గరిడేపల్లి : మండలంలోని వెలిదండ గ్రామంలో చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్న ములకలపల్లి భిక్షంకు ఎండ బారి నుంచి రక్షణ కోసం నేరేడుచర్ల లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో గొడుగును క్లబ్‌ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్‌ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్‌ సభ్యులు రాయిరాల శౌరి, ములకలపల్లి సైదులు, రేగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్‌ వేడుకలు



హుజూర్‌నగర్‌ : రన్‌ ఫర్‌ జీసస్‌ ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ సంపత్‌రెడ్డి



నడిగూడెం : సీఎస్‌ఐ చర్చిలో..



నేరేడుచర్ల : రాంపురం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు

నేరేడుచర్ల : మండలంలో ఈస్టర్‌ పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాంపురం, దిర్శించర్ల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఫాదర్‌లు సాగర్‌ రాజ్‌, శ్యాంలు మాట్లాడుతూ సకల మానవాళిని పాపాల నుంచి రక్షించేందుకు కలవరి గిరిలో మరణించిన క్రీస్తు మూడవ రోజు సజీవుడిగా తిరిగి వచ్చాడని తెలిపారు. సకల జనులు శాంతియుతంగా, సోదర భావంతో జీవించాలని భక్తులకు క్రీస్తు హితోపదేశం చేశారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, నాయకులు చింతమళ్ల సైదులు, పాశం లూకాస్‌, వినోద్‌, శేఖర్‌, పాపయ్య, భర్తులూమ్‌, ప్రకాశ్‌రెడ్డి, బాలస్వామి, పండు, శ్రీను, రవి, రాంబాబు, బాలస్వామి తదితరులు ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని జేజేనగర్‌లో గల బీసీఎం చర్చిలో ఆదివారం ఈస్టర్‌ వేడుకలను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్‌ సుందర్‌రావు మాట్లాడుతూ భక్తులకు ఏసుక్రీస్తు సందేశాన్ని వివరించారు. అనంతరం కేక్‌ కట్‌ చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సునీత, వెంకన్న, సుగుణమ్మ, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలకు చేరవేయాలి

హుజూర్‌నగర్‌ : ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలకి అందేలా చేయాలని మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నియోజకవర్గ పాస్టర్లతో కలిసి రన్‌ ఫర్‌ జీసస్‌ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లడమే రన్‌ ఫర్‌ జీసస్‌ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అనంతరం కొత్త బస్టాండ్‌ నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్‌ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సుధాకర్‌, డేవిడ్‌, పీటర్‌, గుండు శామ్యూల్‌, క్రైస్తవులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో ఆదివారం ఈస్టర్‌ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.



చిలుకూరు : బీసీఎం చర్చిలో మాట్లాడుతున్న పాస్టర్‌ సుందర్‌రావు



నేరేడుచర్ల : దిర్శించర్ల చర్చిలో..

మాజీ సీఎం కేసీఆర్‌కు ఘన స్వాగతం

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గ పర్యటనలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌కు అర్వపల్లిలో బీఆర్‌ఎస్‌ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బస్సులో నుంచి కేసీఆర్‌, భువనగిరి పార్లమెంట్‌ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి క్యామ మల్లేష్‌ పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్‌, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌, వైస్‌ఎంపీపీ మారిపెద్ది భవాణి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్‌ పాల్గొన్నారు.

స్వాగతం పలికిన బీఆర్‌ఎస్‌ శ్రేణులు

నాగారం : ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడానికి మాజీ సీఎం, బీఆర్‌ఎస్‌ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం తిరుమలగిరి నుంచి నాగారం మీదుగా తుంగతుర్తికి చేరింది. ఈ సందర్భంగా కేసీఆర్‌ వాహనం నాగారం చేరుకోగానే బీఆర్‌ఎస్‌ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో కేసీఆర్‌ రెండు నిమిషాల పాటు వాహనాన్ని ఆపి ప్రజలకు, కార్యకర్తలకు, అభివాదం చేశారు. బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్యగౌడ్‌, రాంరెడ్డి, బాలమల్లు, ఈదుల కిరణ్‌, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్వపల్లిలో మాజీ సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్‌ శ్రేణులు

ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు మాయం



బోర్డును తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు

కోదాడరూరల్‌ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ శివారులో వైజంక్షన్‌ వద్ద గల ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. వివరాలు.. కొమరబండ శివారులో హైదరాబాద్‌- విజయవాడ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న సర్వే నెంబర్‌ 48 బై 3ఏ బై 1, 48 బై 3బీ బై 1లో దాదాపు రూ.10 కోట్లకు పైగా విలువ చేసే 1.08 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిని వారం రోజుల క్రితం కొందరు వ్యక్తులు జేసీబీతో శుభ్రం చేస్తుండగా రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి పనులను అడ్డుకొని జేసీబీని పోలీసులకు అప్పగించారు. అనంతరం అధికారులు ఇది ప్రభుత్వ భూమి దీనిలో అక్రమ నిర్మాణాలు చేయరాదని, క్రయవిక్రయలు జరపరాదని హెచ్చరిక చేస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. ఆ బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు.

సీపీఐ నాయకుడు లింగయ్యకు నివాళి

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని గోవిందపురం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు ఎన్నిక లింగయ్య(65) అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఆయన మృతదేహంపై సీపీఐ నాయకులు అరుణపతాకం కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్‌, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎల్లవుల రమేష్‌, నాయకులు జక్కుల రమేష్‌, ప్రసాద్‌, జడ వెంకన్న, స్వామి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

నిధులొచ్చినా.. ప్రహరీ పనులు సున్నా



నడిగూడెం ప్రభుత్వ పశువైద్యశాల వద్ద ప్రహరీ నిర్మించాల్సిన ప్రదేశం

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాల ఎదుట ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేసింది. నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పనులు చేపట్టడం లేదు. దీంతో పశువులకు వైద్యం చేయడానికి సంబంధిత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ప్రహరీ లేకపోవడంతో పశువైద్యశాల చుట్టుపక్కల ప్రాంతాల ధాన్యం వ్యాపారులకు నిలయంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే ప్రహరీ నిర్మించాలని పశువైద్యశాల సిబ్బంది కోరుతున్నారు.

ఆదమరిస్తే అంతే సంగతులు



స్లాబ్‌ పలిగి ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీ

హుజూర్‌నగర్‌ : మున్సిపాలిటీ పరిధిలో స్వరాజ్‌ షోరూం వద్ద ప్రధాన రహదారి నుంచి ప్రియాంక నగర్‌కు వెళ్లే రోడ్డులో డ్రెయినేజీపై స్లాబ్‌ పలిగి ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై గత ఐదు నెలలుగా కాలనీవాసులు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు కరువయ్యారని వాపోతున్నారు. కాలనీవాసులు నిత్యం ఈ రోడ్డు మార్గం నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీపై స్లాబ్‌ పోయించాలని కోరుతున్నారు.

మాస్‌లైన్‌ నాయకుల అరెస్ట్‌

దురాజ్‌పల్లి : రాష్ట్ర మాజీ సీఎం కే.చంద్రశేఖర్‌రావు సూర్యాపేట జిల్లా పర్యటన సందర్భంగా సీపీఐ(ఎంఎల్‌) మాస్‌లైన్‌ నాయకులను ఆదివారం పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌ చేసి స్టేషన్‌కు తరలించారు. మాస్‌లైన్‌ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వీరబోయిన రమేష్‌, మాస్‌లైన్‌ పార్టీ డివిజన్‌ నాయకుడు సయ్యద్‌తోపాటు ఇతరులను అరెస్ట్‌ చేశారు.

ముమ్మరంగా వరి కోతలు

- 11500 ఎకరాల్లో వరి సాగు
- నీరందక 2500 ఎకరాల్లో ఎండిపోయిన పంట



నడిగూడెం సమీపంలో వరి పంట కోస్తున్న యంత్రం

నడిగూడెం : మండలంలో గత వారం రోజులుగా యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతన్నలు ఎక్కువగా యంత్రాలతో వరి పంటను కోయించేందుకు మొగ్గు చూపుతున్నారు. నడిగూడెం మండల కేంద్రంతో పాటు బృందావనపురం, వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం, శ్రీరంగాపురం, చాకిరాల, రత్నవరం, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తెల్లబల్లి గ్రామాల్లో ప్రస్తుత యాసంగి సీజన్‌లో 11500 ఎకరాలలో సాగు చేపట్టారు. తీరా పంట చేతికొచ్చే సమయానికి సాగు నీరందకపోవడంతో దాదాపు 2500 ఎకరాలలో వరి పంట ఎండిపోయింది. 9500 ఎకరాల పంటనే చేతికొచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.

తగ్గిన పంట దిగుబడి

తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో ఉన్న కొద్దిపాటి నీటి సౌకర్యంతో వరి సాగు చేపట్టారు. తీరా పంట చేతికొచ్చే సమయంలో వరికి నీరందకపోవడంతో నీటి ప్రభావం పంట దిగుబడిపై పడింది. దీంతో పంట ఎకరానికి 30 నుంచి 35 బస్తాల వరకు వస్తుందని రైతులు చెబుతున్నారు.

ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు

మండల వ్యాప్తంగా వరి కోతల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాత్రం ప్రారంభించలేదు. దీంతో నూర్పిడి చేసిన పంటను దాళారులు చెప్పిన ధరలకే విక్రయిస్తున్నామని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తే మద్దతు ధర అందుతుందని రైతులు చెబుతున్నారు.

పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు

- ఎమ్మెల్యే మందుల సామేలు

అర్వపల్లి : బీఆర్‌ఎస్‌ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్‌ కుటుంబంతోపాటు ఆ పార్టీ నాయకులు దోచుకుతిన్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ విమర్శించారు. అర్వపల్లిలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌ ఎన్నికల్లో లబ్ధిపొందడం కోసమే కేసీఆర్‌ ఎండిపోయిన పంటల పరిశీలన అంటూ మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజలు కేసీఆర్‌ను ఇక నమ్మే పరిస్థితిలో లేరని, పార్లమెంట్‌ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా బీఆర్‌ఎస్‌ గెలవదని విమర్శించారు. కాంగ్రెస్‌పై బురద చల్లడానికి బీఆర్‌ఎస్‌ తప్పుడు ప్రచారం చేస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్‌ఎస్‌కు లేదన్నారు. బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం మొత్తం కుంభకోణాల మయమైందని అన్నారు. వర్షాభావ పరిస్థితులతో ప్రాజెక్టులలో ఉన్న కొద్దిపాటి నీటిని కూడా పంటలకు వదులుతున్నామని తెలిపారు. వరి పంటలు ఎండిపోకుండా ఎస్సారెస్పీ రెండో దశ కింద గోదావరి జలాలు వదులుతూ రైతులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. మూడు నెలల కాలంలోనే నియోజకవర్గానికి సుమారు రూ.100 కోట్ల వరకు నిధులను మంజూరు చేయించి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గత ఎన్నికల ముందు తన ఫోన్‌ కూడా ట్యాపింగ్‌ చేశారని.. అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్‌, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్‌, పీఏసీఎస్‌ మాజీ చైర్మన్‌ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, సామ అభిషేక్‌రెడ్డి, పాశం యాదవరెడ్డి, మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్‌, బైరబోయిన మహరాజు, సైదులు, దిర్శనపు కృష్ణమూర్తి, కొమారి మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్‌, రమావత్‌ భీముడు, నాయకులు నిద్ర సంపత్‌, డాక్టర్‌ లక్ష్మణ్‌, బింగి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.